క్లుప్తంగా

నేడు ఏపీటీఎస్‌ఐఏ సమావేశం

వైవీయూ: కడప నగరంలోని హరిత టూరిజం హోటల్‌లో ఈనెల 24వ తేదీ ఆదివారం ఉదయం ఏపీ టైప్‌రైటింగ్‌ అండ్‌ షార్ట్‌హ్యాండ్‌ ఇన్‌స్టిట్యూట్స్‌ అసోసియేషన్‌ (ఏపీటీఎస్‌ఐఏ) సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఇ.శ్రీరాములు, ఏజీకే మూర్తి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శివకృష్ణ, నవీన్‌కుమార్‌లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సోషల్‌ వెల్ఫేర్‌ డీడీ కె. సరస్వతి, వైవీయూ ప్రిన్సిపాల్‌ ఆచార్య ఎస్‌.రఘునాథరెడ్డి, గ్రౌండ్‌వాటర్‌ అండ్‌ ఆడిట్‌శాఖ డీడీ కె.సన్నన్నలు ముఖ్యఅతిథులుగా హాజరవుతారని తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 3గంటలకు సంఘానికి ఎన్నికలు నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుంటారని తెలిపారు.

నేడు హెరిటేజ్‌ వాక్‌

కడప కల్చరల్‌ : భారత జాతీయ కళా వారసత్వ సంస్కృతి పరిరక్షణ సంస్థ (ఇంటాక్‌) కడప చాప్టర్‌ ఆధ్వర్యంలో ఆదివారం హెరిటేజ్‌ వాక్‌ నిర్వహించనున్నట్లు సంస్థ జిల్లా కన్వీనర్‌ లయన్‌ కె.చిన్నపరెడ్డి తెలిపారు. ఉదయం 7 గంటలకు కడప నగర సమీపంలోని పాలకొండలవద్దగల నగర వనంలో వాక్‌ ప్రారంభమవుతుందని తెలిపారు. ఇంటాక్‌ సభ్యులు, అతిథులు కార్యక్రమంలో పాల్గొంటారన్నారు.

ఎన్నికల కోడ్‌ ఉల్లంఘన



గోడలపై రాహుల్‌ గాంధీని ప్రధాని చేయాలంటూ ఉన్న రాతలు

కడప వైఎస్‌ఆర్‌ సర్కిల్‌: ఎన్నికల కోడ్‌ వచ్చిన నేపథ్యంలో అధికారులు కడప రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేశారు. అయితే డీసీసీ అధ్యక్షుడి ఆధ్వర్యంలో నగర శివార్లలోని గువ్వల చెరువు ఘాట్‌ నుంచి పలు ప్రధాన కూడళ్లలోని గోడలపై కాంగ్రెస్‌ పార్టీని గెలిపిద్దాం.. నాయకులు రాహుల్‌ గాంధీని ప్రధానిని చేద్దాం అంటూ ఉన్న రాతలను కూడా పట్టించుకోవడం లేదు.

కాంక్రీటు కుప్పలను తొలగించాలి



రింగురోడ్డు అనుకుని ఉన్న కాంక్రీట్‌ కుప్పలు

కడప వైఎస్‌ఆర్‌ సర్కిల్‌: నగర శివార్లలోని రిమ్స్‌ను అనుకొని ఉన్న రింగు రోడ్డుపై ఉన్న కాంక్రీటు కుప్పలను తొలగించాలని స్థానిక ప్రజలు, వాహనాదారులు కోరుతున్నారు. నగరంలోని కొందరు కాంట్రాక్టర్లు కాంక్రీటును ఎక్కడపడితే అక్కడ వదిలి వేయడంతో రాత్రి సమయంలో అవి కనిపించక వాహనాదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పచ్చని చెట్లకు నిప్పు



రింగు రోడ్డులో అగ్నికి ఆహుతైన చెట్లు

కడప వైఎస్‌ఆర్‌ సర్కిల్‌: కడపలోనిరిమ్స్‌లో సమీపంలోని రింగు రోడ్డుకు ఆనుకొని ఉన్న పచ్చని చెట్లకు గుర్తు తెలియని వక్తులు నిప్పు పెట్టడంతో కాలి బూడిద అయ్యాయి. ప్రస్తుతం వేసవి కాలం కావడంతో గుర్తు తెలియని వ్యక్తుల చర్యలకు పచ్చని చెట్లు మంటల్లో మాడిమసి అవుతున్నాయి. చెట్లను కాపాడే విషయంలో అధికారులు దృష్టి సారించడంతో పాటు ప్రజలు కూడా చెట్ల విషయంలో బాధ్యతగా వ్యవహరించాలని పలువురు సూచిస్తున్నారు.

లీగల్‌ ఎయిడ్‌ క్లినిక్స్‌ పురోగతిపై సమీక్ష



మాట్లాడుతున్న జడ్జి ఎస్‌. బాబా ఫక్రుద్దీన్‌

కడప అర్బన్‌: లీగల్‌ ఎయిడ్‌ క్లినిక్స్‌ పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని, మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికారసంస్థ సెక్రటరీ, జడ్జి ఎస్‌. బాబా ఫక్రుద్దీన్‌ పేర్కొన్నారు. శనివారం న్యాయసేవాసదన్‌లో లీగల్‌ ఎయిడ్‌ క్లినిక్‌ల పురోగతిని సమీక్షించడానికి ప్యానల్‌ న్యాయవాదులు, పారా లీగల్‌ వలంటీర్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ లీగల్‌ ఎయిడ్‌ క్లినిక్‌, పారా లీగల్‌ వలంటీర్‌ల విధి విధానాలను.. లీగల్‌ సర్వీసెస్‌ అథారిటీ చట్టం గురించి వివరించారు. చీఫ్‌ లీగల్‌ ఎయిడ్‌ డిఫెన్స్‌ కౌన్సిల్‌ పి. హరిబాబు, ప్యానల్‌ న్యాయవాదులు, పారా లీగల్‌ వలంటీర్‌లు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి



నగర అనుబంధ విభాగాల అధ్యక్షుడిని సన్మానిస్తున్న పస్తం అంజి తదితరులు



పార్టీ పదవులు పొందిన వారిని సత్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కడప కార్పొరేషన్‌: ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల్లో రెట్టించిన ఉత్సాహంతో వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేయాలని బేడ, బుడగ జంగం హక్కుల పోరాట సమితి నాయకులు, వైఎస్సార్‌సీపీ యువజన నాయకులు పస్తం అంజి అన్నారు. శనివారం ఆయన ఆధ్వర్యంలో నూతన నగర అధ్యక్షుడిగా నియమితులైన ఎస్‌. సుబ్బారెడ్డి, నగర మహిళా అధ్యక్షురాలు టీపీ వెంకట సుబ్బమ్మ, క్రిస్టియన్‌ మైనార్టీ అధ్యక్షుడు విజయ్‌ కిషోర్‌,వైఎస్సార్‌ టీయూసీ నగర అధ్యక్షుడు ఏ–1 నాగరాజులకు శాలువాలు కప్పి సన్మానించారు. అనంతరం కేక్‌ కట్‌ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా అంజి మాట్లాడుతూ నూతన నగర కమిటీ అనుబంధ అధ్యక్షులుగా ఎంపికైన ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ పట్ల విధేయత, అంకిత భావంతో పనిచేస్తే పదవులు వాటంతట అవే వస్తాయనడానికి వీరే నిదర్శనమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్సార్‌సీపీ ఎస్సీసెల్‌ అధ్యక్షుడు సీహెచ్‌ వినోద్‌, కంచుపాటి బాబు, బండి మరియలు, తులశమ్మ, సుశీలమ్మ, మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి పనిచేసేవారికి వైఎస్సార్‌సీపీలో గుర్తింపు

కడప కార్పొరేషన్‌: కష్టపడి పనిచేసే కార్యకర్తలు, నాయకులకు వైఎస్సార్‌సీపీలో గుర్తింపు ఉంటుందని ఆ పార్టీ నాయకులు పి. సంపత్‌ కుమార్‌, చైతన్య అన్నారు. శనివారం పార్టీ నగర అధ్యక్షుడిగా నియమించబడిన ఎస్‌వీ సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులు కోలా కొండయ్య, మహిళా విభాగం నగర అధ్యక్షురాలు టీపీ వెంకట సుబ్బమ్మలను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరిని కలుపుకొని పోయే స్వభావం కలిగిన ఎస్‌. సుబ్బారెడ్డి, వెంకటసుబ్బమ్మ, కొండయ్యలకు పార్టీ పదవులు రావడం అభినందనీయమన్నారు. వారు ఇంకా కష్టపడి మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో బీసీ సెల్‌ జిల్లా అధ్యక్షులు బంగారు నాగయ్య, యస్సి సెల్‌ జిల్లా అధ్యక్షులు సిహెచ్‌ వినోద్‌, సేవాదళ్‌ జిల్లా అధ్యక్షులు సమరనాద్‌ రెడ్డి, ట్రేడ్‌ యూనియన్‌ జిల్లా అధ్యక్షులు జాషువా, స్టూడెంట్‌ యూనియన్‌ జిల్లా అధ్యక్షులు సాయి దత్త, కో ఆప్షన్‌ మెంబెర్‌ జహీర్‌, ప్రశాంత్‌ తదితరులు పాల్గొన్నారు.

సురేష్‌బాబుకు సన్మానం

కష్టపడి పనిచేసిన వారికి వైఎస్సార్‌ సీపీలో తగిన గుర్తింపు లభిస్తుందని వైఎస్సార్‌ సీపీ రీజినల్‌ కో ఆర్డినేటర్‌ కె.సురేష్‌బాబు తెలిపారు. శనివారం వైఎస్సార్‌ కాంగ్రెస్‌ పార్టీ నగర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన గోపాలకృష్ణ ఆధ్వర్యంలో మేయర్‌ సురేష్‌బాబును సన్మానించారు. ఈ సందర్భంగా సురేష్‌బాబు మాట్లాడుతూ పదవులు పొందిన వారంతా ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు అనంతరం గోపాలకృష్ణ మాట్లాడుతూ తమపై నమ్మకముంచి పదవి ఇచ్చిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు సుబ్బారెడ్డి, సేవాదళ్‌ అధ్యక్షుడు సమరనాథరెడ్డి, వైద్య విభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్‌ శివానాయక్‌ తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్‌ యువతకు ఆదర్శప్రాయుడు



కాగాడాల ప్రదర్శన నిర్వహిస్తున్న సీపీఐ, వివిధ సంఘాల నాయకులు



భగత్‌సింగ్‌ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఆర్‌ఎస్‌వైఎఫ్‌ నాయకులు

వైవీయూ : స్వాతంత్య్ర సమరయోధుడు భగత్‌సింగ్‌ వర్ధంతి సందర్భంగా పలు విద్యార్థి సంఘాల నాయకులు ఆయనకు నివాళులర్పించారు. కడప నగరంలోని ఆర్‌ఎస్‌వైఎఫ్‌ కార్యాలయంలో భగత్‌సింగ్‌ చిత్రపటానికి సంఘం రాష్ట్ర కార్యదర్శి కె. శంకర్‌ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్‌ పోరాటపటిమను వివరించారు. భగత్‌సింగ్‌ యువతకు ఆదర్శపారయుడని అన్నారు. అదే విధంగా ఆర్‌ఎస్‌యూ కార్యాలయంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రవిశంకర్‌రెడ్డి భగత్‌సింగ్‌ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్‌ఎస్‌వైఎఫ్‌ జిల్లా కార్యదర్శి నాగేంద్రబాబు, తాహీర్‌, మోక్ష,సాయి, ఆర్‌ఎస్‌యూ నాయకులు చెన్నకేశవరెడ్డి, హరిబాబు, సుమంత్‌ పాల్గొన్నారు.

భగత్‌సింగ్‌ స్ఫూర్తితో కులమత రాజకీయాలను ఓడిద్దాం

కడప కోటిరెడ్డిసర్కిల్‌ : దేశంలో పెట్రేగిపోతున్న కులమత రాజకీయాలను భగత్‌ సింగ్‌ స్ఫూర్తితో ఓడించాలని భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పిలుపునిచ్చారు. శనివారం ఏఐఎస్‌ఎఫ్‌, ఏఐవైఎఫ్‌ ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధులు సర్దార్‌ భగత్‌ సింగ్‌ , రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతి సందర్భంగా జిల్లా పరిషత్‌ నుంచి 7 రోడ్ల కూడలి వరకు కాగడాల ప్రదర్శన చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు సర్దార్‌ భగత్‌ సింగ్‌ బ్రిటీష వలస పాలకుల దోపిడీ నుంచి భారతదేశాన్ని కాపాడాలని, భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కోసం పోరాటం మొదలు పెట్టారన్నారు. హిందుస్థాన్‌ సోషలిస్ట్‌ రిపబ్లిక్‌ అసోసియేషన్‌ లో క్రియాశీలకంగా ఉంటూ సోషలిస్టు భావాలను ప్రజలకు పంచిపెట్టాడన్నారు. బ్రిటీష ప్రభుత్వం భగత్‌ సింగ్‌,రాజ్‌, గురు సుఖదేవ్‌ లను కర్కశంగా ఉరి తీసిందన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్‌ జిల్లా కార్యదర్శి జి వలరాజు, ఏఐవైఎఫ్‌ జిల్లా కార్యదర్శి వి గంగా సురేష్‌ , సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్‌, సీపీఐ నాయకులు వెంకటరమణ, బ్రహ్మం, కడప నగర అధ్యక్ష కార్యదర్శులు కే శివశంకర్‌ అరుణ్‌ అకిరానంద్‌ శివ తేజ, లీలాకృష్ణ, సాయి, అఖిల్‌ ,ఓబులేష్‌, మల్లికార్జున, రాజేష్‌ చేతన్‌ తదితరులు పాల్గొన్నారు.

అశ్లీల సాహిత్యం ప్రమాదకరం



పుస్తకాలను ఆవిష్కరిస్తున్న అతిథులు

కడప కల్చరల్‌ : అశ్లీల సాహిత్యం యువతను తప్పుదారి పట్టిస్తుందని, జ్ఞాన శూన్యులుగా మారుస్తుందని, ఈ ధోరణి సమాజానికి ప్రమాదకరమని అభ్యుదయ రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు ఆచార్య ఎన్‌.ఈశ్వర్‌ రెడ్డి అన్నారు. అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యంలో సీపీ బ్రౌన్‌ భాషా పరిశోధన కేంద్రంలో ఈదర గోపీచంద్‌ రచించిన × కామోత్సవ దహనం , ×తేనెటీగ కాదది విషపు తేలు× అనే పుస్తకాల ఆవిష్కరణ సభ శనివారం సాయంత్రం నిర్వహించారు. సభకు అధ్యక్షత వహించిన ఆచార్య ఈశ్వర రెడ్డి మాట్లాడుతూ సమాజ స్థితిగతులకు అద్దం పట్టే సాహిత్యాన్ని, సమాజాన్ని చైతన్య పరిచే సాహిత్యాన్ని ఆదరించాల్సిన అవసరం ఉందన్నారు.

అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు డాక్టర్‌ సంజీవమ్మ పుస్తక సమీక్ష చేస్తూ సాహిత్యంలో అశ్లీలం పెరిగినప్పుడు తప్పని చెప్పేవాళ్లు రచయితలన్నారు. పుస్తక రచయిత, అశ్లీలతా ప్రతిఘటన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఈదర గోపీచంద్‌ మాట్లాడుతూ పుస్తకాలు వ్యక్తిత్వ నిర్మాణాన్ని పెంచేలా ఉండాలన్నారు. సాహిత్యం లక్ష్యం సర్వ మానవ అభ్యుదయమన్నారు. దుష్ట సాహిత్య దహనం నిరంతరం జరగాలన్నారు. ఏఐటీయూసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్‌.నాగసుబ్బారెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు బషీరున్నిసా మాట్లాడారు. అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్‌ తక్కోలు మాచిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్‌ తుమ్మలూరు సురేష్‌ బాబు, జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్‌ రాజగోపాల్‌ రెడ్డి, సాహితీ అభిమానులు పాల్గొన్నారు.

చైన్‌ స్నాచింగ్‌కు పాల్పడిన వ్యక్తి అరెస్ట్‌



స్వాధీనం చేసుకున్న బంగారు చైన్‌, నిందితుడితో చిన్నచౌక్‌ సీఐ నరసింహారెడ్డి

కడప అర్బన్‌: కడపలోని చిన్నచౌక్‌ పోలీస్‌స్టేషన్‌ పరిధిలో శంకరాపురం, నారాయణ కళాశాల సమీపంలో మహిళ మెడలోనుంచి బంగారు ఆభరణాన్ని లాక్కెళ్లాడు. ఈ సంఘటనపై జిల్లా ఎస్పీ ఆదేశాలపై కడప డీఎస్పీ ఎం.డి షరీఫ్‌ పరవేక్షణలో చిన్నచౌక్‌ సీఐ నరసింహారెడ్డి ఎస్‌ఐలు పి. రవి కుమార్‌, మహమ్మద్‌ రఫీ ప్రత్యేక బృందంతో దర్యాప్తు ప్రారంభించారు. కడపలోని వైఎస్‌ఆర్‌ కాలనీలో నివాసం ఉంటున్న సద్దాం హుసేన్‌ బంగారు చైన్‌ను దొంగిలించినట్లు గుర్తించారు. అతని వద్ద నుంచి 25 గ్రాముల బంగారు చైన్‌ను రికవరీ చేశారు. సంఘటన వివరాలను కడప చిన్నచౌక్‌ పోలీస్‌స్టేషన్‌లో శనివారం రాత్రి నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీఐ వివరించారు.

ఉచిత సమ్మర్‌ కోచింగ్‌

కమలాపురం : స్థానిక సీఎస్‌ఎస్‌ఆర్‌ అండ్‌ ఎస్‌ఆర్‌ఆర్‌ఎం డిగ్రీ, పీజీ కళాశాలలో ఈనెల 25 నుంచి ఉచిత సమ్మర్‌ కోచింగ్‌ క్యాంప్‌ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్‌ రాజగోపాల్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోచింగ్‌ క్యాంప్‌లో స్పోకెన్‌ ఇంగ్లీష్‌, మైక్రోసాఫ్ట్‌ ఆఫీస్‌, మ్యాథమెటిక్స్‌, ఆప్టిట్యూడ్‌ అండ్‌ లాజికల్‌ రీజనింగ్‌,అడోబ్‌, ఫొటోషాప్‌ తదితర కో ర్సులలో శిక్షణ నిస్తామన్నారు. అలాగే కోచింగ్‌ అనంతరం ఉచితం సర్టిఫికెట్స్‌ అందజేస్తామన్నారు. ఎర్రగుంట్ల, ప్రొద్దుటూరు తదితర ప్రాంతాల విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కలిప్తున్నామన్నారు. విద్యార్థులు 83748 35712 నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

సాహితీ సేవకులు బండ్ల వెంకటరమణయ్య



సాహితీవేత్తను సత్కరిస్తున్న నిర్వాహకులు

కడప కల్చరల్‌ : తెలుగు సాహిత్యానికి బండ్ల వెంకటరమణయ్య సాహితీ సేవలు చిరస్మరణీయమని, ఆయన విలక్షణ సేవలను మరువలేమని వక్తలు కొనియాడారు. శనివారం బండ్ల వెంకటరమణయ్య శత జయంతి సభను రాజరాజేశ్వరి మందిరంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు జి.రామమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బండ్ల వెంకటరమణయ్య అటు తెలుగు సాహిత్యంతోపాటు ఇటు ఆంగ్ల, గణిత శాస్త్రంలో కూడా ప్రతిభశాలి అన్నారు. ఆయన రచించిన మంజీర విలాసం, మధురా విజయం తదితర కావ్యాలు తెలుగు సాహిత్యంలో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. ఈ సందర్భంగా ధార్మిక ఉపన్యాసకులు కె.వి.నారాయణ రెడ్డి, కె.సుబ్బారెడ్డి, బి.వి. సుబ్బారెడ్డి, కె. రాజారెడ్డి, ఎస్‌.శ్రీనివాసులు, ఏ.ముకుందారెడ్డి, ఎస్‌. సుబ్బరామ చంద్రయ్య, జి.రామకృష్ణలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు సాహిత్యాభిమానులు పాల్గొన్నారు.

పుట్టగొడుగుల శిక్షణతో ఉపాధి అవకాశం



పుట్టగొడుగులు తయారుచేసిన మహిళలతో కేవీకే శాస్త్రవేత్త శిల్పకళ

వైవీయూ: పుట్టగొడుగుల పెంపకం నేర్చుకోవడం ద్వారా స్వయం ఉపాధి లభిస్తుందని ఊటుకూరు కృషివిజ్ఞానకేంద్రం (కేవీకే) సస్యరక్షణ శాస్త్రవేత్త డా. వి. శిల్పకళ సూచించారు. కడప నగర పరిధిలోని ఊటుకూరు కేవీకేలో పుట్టగొడుగుల పెంపకంపై రెండురోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టగొడుగులు చక్కటి పౌష్టికాహారం అన్నారు. రానున్న రోజుల్లో ప్రజల్లో పుట్టగొడుగుల వినియోగం మరింత పెరుగుతుందన్నారు. పుట్టగొడుగుల పెంపకం కుటీరపరిశ్రమగా చేపట్టడం ద్వారా మంచి లాభాలను గడించవచ్చన్నారు. రైతులు శిక్షణ పొందేందుకు రావాలని సూచించారు. అనంతరం పాల పుట్టగొడుగులు, ముత్యపుచిప్ప పుట్టగొడుగల పెంపకంపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో రైతులు, మహిళలు పాల్గొన్నారు.

మతోన్మాదుల బారి నుంచి రాజ్యాంగాన్ని కాపాడుకుందాం



భగత్‌ సింగ్‌ చిత్రపటం వద్ద నినాదాలు చేస్తున్న డీవైఎఫ్‌ఐ నాయకులు

కడప వైఎస్‌ఆర్‌ సర్కిల్‌: మతోన్మాదుల నుంచి భారత దేశాన్ని, లౌకిక రాజ్యాంగాన్ని కాపాడుకుందామని డీవైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్‌ పేర్కొన్నారు. శనివారం నగరంలోని సీపీఎం కార్యాలయంలో భగత్‌ సింగ్‌ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటీష సామ్రాజ్యవాదుల నుంచి భారతదేశాన్ని విముక్తి చేయడానికి యువకులను పెద్ద ఎత్తున ఉద్యమాల్లోకి తీసుకురావడంలో భగత్‌ సింగ్‌ కీలకంగా వ్యవహరించారని తెలిపారు. దేశం కోసం అతి చిన్న వయసులోనే నవ్వుతూ ఉరి కంభం ఎక్కిన విప్లవ వీరుడు అని కొనియాడారు. నేడు సామ్రాజ వాద శక్తులు భారతదేశంలో చొరబడి ప్రజల సొమ్మును లూటీ చేస్తున్నాయని అన్నారు. మతం మత్తులో , దేవుడి పేరుతో పోరాటంలోకి రాకుండా బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని ఆరోపించారు.కార్యక్రమంలో సీపీఎం నాయకులు శ్రీనివాసులు రెడ్డి, దస్తగిరి రెడ్డి, చంద్రారెడ్డి, సుబ్బయ్య డివైఎఫ్‌ఐ నగర అధ్యక్షులు షేక్‌ షాకీర్‌ నగర ఉపాధ్యక్షులు విజయ్‌, ఎస్‌ ఎఫ్‌ ఐ జిల్లా ఉపాధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు

బస్సు యాత్రను జయప్రదం చేయాలి



మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి అంజద్‌బాషా, చిత్రంలో మేయర్‌ సురేష్‌బాబు, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి తదితరులు

కడప కార్పొరేషన్‌ : ఈనెల 27వ తేదీ ఇడుపులపాయ నుంచి ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో ప్రారంభమయ్యే బస్సు యాత్రను పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని ఉప ముఖ్యమంత్రి అంజద్‌ బాషా, వైఎస్సార్‌ సీపీ రీజినల్‌ కో ఆర్డినేటర్‌ కె.సురేష్‌బాబు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక అపూర్వ కల్యాణ మండపంలో అనుబంధ సంఘాల నాయకులు,కార్పొరేటర్లు, డివిజన్‌ ఇన్‌ఛార్జిలతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికలకు ఇంకా రెండు నెలల సమయం ఉన్నందున ఈ రెండు నెలలపాటు ప్రజల మధ్యనే ఉండేందుకు ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి కార్యచరణ ప్రణాళిక రూపొందించారన్నారు. ఈ మేరకు కడప పార్లమెంటు నియోజకవర్గానికి సంబంధించిన మేమంంతా సిద్ధం సభ ప్రొద్దుటూరులో 27వ తేది సాయంత్రం 4.00 గంటలకు నిర్వహిస్తారన్నారు ఈ సభకు కడప నగరంలోని అన్ని డివిజన్ల నుంచి పెద్ద ఎత్తున తరలివెళ్లి జయప్రదం చేయాలన్నారు. ప్రతి డివిజన్‌ నుంచి వెయ్యి మందికి తక్కువ కాకుండా జన సమీకరణ చేయాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, ఏపీ సోషల్‌ వెల్ఫేర్‌ బోర్డు చైర్మన్‌ పులి సునీల్‌కుమార్‌, డిప్యూటీ మేయర్‌ నిత్యానంద రెడ్డి, వైఎస్సార్‌ సీపీ నేతలు సొహైల్‌ అహ్మద్‌,జమాల్‌వలీ, బంగారు నాగయ్య యాదవ్‌ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మైనార్టీ వైస్‌ ప్రెసిడెంట్‌గా జిలాన్‌ బాషా




జిలాన్‌ బాషాకు నియామక పత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

కమలాపురం : పట్టణానికి చెందిన షేక్‌ జిలాన్‌బాషాను వైఎస్సార్‌ సీపీ జిల్లా మైనార్టీ వైస్‌ ప్రెసిడెంట్‌గా నియమించినట్లు ఆ పార్టీ పార్లమెంట్‌ జిల్లా అధ్యక్షుడు సురేష్‌బాబు ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే ఉత్తర్వుల కాపీని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి జిలాన్‌బాషాకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా జిలాన్‌బాషా మాట్లాడుతూ తన పట్ల ఎంతో నమ్మకం ఉంచి జిల్లా పార్టీ పదవి కట్టబెట్టారని, ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. అలాగే ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌ రెడ్డికి, జిల్లా అధ్యక్షుడు సురేష్‌బాబులకు శాలువ కప్పి పూలమాలలతో ఆయన సత్కరించారు.

సంక్షేమ పథకాలను చూసి ఓటు వేయండి



ప్రజల సమస్యలు వింటున్న ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి



నాగాయపల్లెలో ఎన్నికల ప్రచారం చేస్తున్న డాక్టర్‌ రమ్యతారెడ్డి

చింతకొమ్మదిన్నె : రాష్ట్రంలో ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను చూసి ఓటు వేయాలని కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన కడప నగర పరిధి 16వ డివిజన్‌లోని చంద్రప్రతాప్‌రెడ్డి కాలనీ, మామిళ్ళపల్లి, మామిళ్ళపల్లి దళితవాడ, పెద్ద ముసల్‌ రెడ్డిపల్లి, నాయనవారిపల్లి, బలిజపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్మోహన్‌రెడ్డి ప్రజల వద్దకే పాలనను అందిస్తూ, సంక్షేమ పథకాలతో పాటు అభివద్ధిని చేస్తూ దేశంలోనే రాష్ట్రాన్ని ఉన్నత స్థానంలో నిలిపారన్నారు. ప్రతి ఒక్కరికి వైఎస్సార్‌ కాంగ్రెస్‌ పార్టీ ప్రభుత్వంలో కుల, మతాలకు, పార్టీలకు, అతీతంగా మేలు జరిగిందని ప్రతి ఒక్కరూ ఫ్యాన్‌ గుర్తుపై ఓటు వేసి కడప ఎంపీ అభ్యర్థిగా వైఎస్‌ అవినాష్‌రెడ్డిని, కమలాపురం నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థిగా నన్ను గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. కార్యక్రమంలో డివిజన్‌ ఇంచార్జి నాగిరెడ్డి ప్రసాద్‌రెడ్డి, మండల కన్వీనర్‌ గూడా ప్రభాకర్‌రెడ్డి, కో కన్వీనర్‌ కళాయాదవ్‌, ఉపమండాల అధ్యక్షుడు గజ్జల సుధాకర్‌రెడ్డి, ఏపీ ఈడిగ కార్పొరేషన్‌ డైరెక్టర్‌ కష్టయ్య, సర్పంచులు, ఎంపీటీసీలు, గృహ సారథులు, బూత్‌ కన్వీనర్లు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి వైఎస్సార్‌సీపీతోనే సాధ్యం

పెండ్లిమర్రి : రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం వైఎస్సార్‌ సీపీతోనే సాధ్యమని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి కుమార్తె డాక్టర్‌ రమ్యతారెడ్డి తెలిపారు. శనివారం నాగాయపల్లె గ్రామ పంచాయతీలోని నాగాయపల్లె, కారపురెడ్డిపల్లె, ఏరాసుపల్లె గ్రామాల్లో ఆమె ఇంటింటికి తిరిగి ఫ్యాన్‌ గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించి మాట్లాడారు. దేశంలో ఎక్కడాలేని విధంగా అమలు చేసి సంక్షేమ పథకాలు ప్రతి గడప చేరాలంటే జగనన్నను మరోసారి సీఎంను చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్‌ గుర్తుకు ఓటువేసి ఎంపీ అభ్యర్థి వైఎస్‌ అవినాష్‌రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థి పి.రవీంద్రనాథ్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. జెడ్పీ వైస్‌ చైర్మన్‌ బాలయ్య, మండల కన్వీనర్‌ చంద్రారెడ్డి, ఎంపీపీ వరలక్ష్మి, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు రమణారెడ్డి, ఆగ్రో కార్పొరేషన్‌ డైరెక్టర్‌ చావలి శివ, జేసీఎస్‌ కన్వీనర్‌ అమర్‌నాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లింగనిర్ధారణ పరీక్షలు నేరం

చింతకొమ్మదిన్నె : లింగ నిర్ధారణ పరీక్షలు నేరమని ఐసీడీఎస్‌ సీడీపీఓ రమాదేవి తెలిపారు. శనివారం స్థానిక సీకేదిన్నె ఐసీడీఎస్‌ ప్రాజెక్టు కార్యాలయంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు నేరమన్నారు. వీటిని ప్రోత్సహించిన, లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకున్న శిక్షార్హులు అవుతారన్నారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం లీగల్‌ ఆఫీసర్‌ సునీత రాజు మాట్లాడుతూ పిల్లల రక్షణ కోసం ఉన్న చట్టాల గురించి, 1098 హెల్ప్‌ లైన్‌ గురించి అవగాహన కల్పించామన్నారు.

27న కంటి వైద్య శిబిరం

కమలాపురం : స్థానిక స్వామి వివేకానంద హైస్కూల్‌లో ఈనెల 27న బ్యాక్‌వర్డ్‌ కమ్యూనిటీ డెవలప్‌మెంట్‌ సొసైటీ, మదర్‌ థెరిసా సేవా సమితి చారిటబుల్‌ ట్రస్ట్‌ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ కంటి వైద్య నిపుణులు గురుమూర్తి, గురు అభిలాష్‌లు వైద్య శిబిరానికి వచ్చే రోగులను పరీక్షించి ఉచితంగా మందులు, కంటి అద్దాలు పంపిణీ చేస్తారన్నారు.